# మధిర గడ్డ.. 'భట్టి' అడ్డా..

- 35,452 ఓట్ల భారీ మెజార్టీతో భట్టి గెలుపు
- ప్రతి రౌండులోనూ కొనసాగిన హవా
- నాల్గోసారి విజయ ఢంకా


విజయసంకేతం చూపిస్తున్న భట్టి దంపతులు, కుమారుడు

మధిర: మధిర శాసన నియోజకవర్గానికి నవంబర్ 30న జరిగిన ఎన్నికకు సంబంధించి ఆదివారం వెలువడిన ఫలితాల్లో సీఎల్పీ నేత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క తన సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమలరాజ్‌పై ఘన విజయం సాధించారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు విజయం సాధించిన భట్టి 2023 ఎన్నికల్లో నాల్గవ సారి కూడా గెలుపొందారు. దీనితో మధిర గడ్డ..భట్టి అడ్డాగా మార్చుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ముందుగా చేపట్టిన పోస్టల్, ఇన్‌సర్వీస్ బ్యాలెట్ల లెక్కింపులో భట్టివిక్రమార్కకు 673 ఓట్ల మెజార్టీ వచ్చింది. అనంతరం చేపట్టిన ఈవీఎంల లెక్కింపులో భట్టివిక్రమార్క 34,779 ఓట్ల మెజార్టీ రాగా మొత్తం 35,452 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మధిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు సంబంధించి మధిర ఎన్నికల రిటర్నింగ్ అధికారి గణేష్ ఆధ్వర్యంలో 20 రౌండ్లుగా లెక్కింపును చేపట్టారు. మొదటి రౌండు నుంచి 20వ రౌండు వరకు ప్రతి రౌండులో భట్టివిక్రమార్క తన ఆధిక్యతను కొనసాగించారు.

**రౌండ్ల వారీగా భట్టి సాధించిన ఓట్లు**

| | భట్టివిక్రమార్క | కమల్‌రాజ్ | ఆధిక్యత |
|---|---|---|---|
| 1 | 5,305 | 3,321 | 1,984 |
| 2 | 6,108 | 3,781 | 2,327 |
| 3 | 6,197 | 4,318 | 1,879 |
| 4 | 6,323 | 4,128 | 2,195 |
| 5 | 5,425 | 3,311 | 2,114 |
| 6 | 6,371 | 4,189 | 2,182 |
| 7 | 6,177 | 4,409 | 1,768 |
| 8 | 5,659 | 4,206 | 1,453 |
| 9 | 5,867 | 4,700 | 1,167 |
| 10 | 5,485 | 4,185 | 1,300 |
| 11 | 5,606 | 3,761 | 1,845 |
| 12 | 5,921 | 3,881 | 2,040 |
| 13 | 5,536 | 3,174 | 2,362 |
| 14 | 5,514 | 3,579 | 1,935 |
| 15 | 4,997 | 3,659 | 1,338 |
| 16 | 4,966 | 3,555 | 1,411 |
| 17 | 5,541 | 3,629 | 1,912 |
| 18 | 5,349 | 3,520 | 1,829 |
| 19 | 4,669 | 3,181 | 1,488 |
| 20 | 801 | 551 | 250 |

## ఎవరికెన్ని ఓట్లు..

మధిర: మధిర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో నిలవగా ప్రధాన పార్టీ అభ్యర్థుల కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మల్లు భట్టివిక్రమార్కకు 1,08,970 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజ్‌కు 73,518 ఓట్లు వచ్చాయి. అలాగే సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు 6,575 ఓట్లు, బీజేపీ అభ్యర్థి పెరుమాళ్లపల్లి విజయరాజుకు 2,021 ఓట్లు వచ్చాయి. బరిలో నిలిచిన ఆంబోజు బుద్ధయ్యకు 1,242 ఓట్లు, కనకపూడి నాగేశ్వరరావుకు 188 ఓట్లు, కొప్పుల శ్రీనివాసరావుకు 69 ఓట్లు, బలవంతపు కల్యాణకుమార్‌కు 83 ఓట్లు వచ్చాయి. బొమ్మెర రామ్మూర్తికి 375, ఇనపనూరి రూబెన్ ప్రదీప్‌కుమార్‌కు 99, కనకపూడి స్టాన్లీ జొనాథన్‌కు 99, కొత్తపల్లి బాబుకు 169, జంగం రామచంద్రయ్యకు 322, మార్కపూడి రాందాస్‌కు 850, చిలకబత్తిని స్టాలిన్‌కు 340, ఈవీఎం నోటాకు 1,448 ఓట్లు నమోదయ్యాయి. అదేవిధంగా పోస్టల్, ఇన్‌సర్వీస్ ఓట్లకు సంబంధించి నోటాకు 5 ఓట్లు, ఇన్‌వాలీడ్ 30 ఓట్లు, రిజక్టెడ్ 25 ఓట్లు ఉన్నాయి.

**మధిర 'హస్త'గతం..**

భటి విజయంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు సీపీఐ, టీడీపీ, వైఎస్సార్ తెలంగాణ పార్టీ, తెలంగాణ జనసమితి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చిన భటి సతీమణి నందిని, తనయుడు సూర్యవిక్రమాదిత్యను ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు.

# సత్తుపల్లి రాగమయ(యి)ం..

- రెండు మినహా అన్నీ రౌండ్లు కాంగ్రెస్‌కే ఆధిక్యం
- పోస్టల్ బ్యాలెట్లలోనూ అదే హవా..


మట్టా దంపతులు..

సత్తుపల్లి, సత్తుపల్లి టౌన్: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి విజయఢంకా మోగించారు. మొత్తం ఇరవై రౌండ్లలో రెండు మినహా అన్ని రౌండ్లు ఆధిక్యత ప్రదరించారు. అన్ని రౌండ్లు ముగిసే సమయానికి 1,11,245 ఓట్లు రాగమయికి పోలవ్వగా, తన సమీప అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు 91,805 పోలయ్యాయి. ఈమేరకు 19,440 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రపై విజయం సాధించారు.

**పోస్టల్‌లోనూ ఆధిక్యత**

కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోను రాగమయి ఆధిక్యత లభించింది. రాగమయికి 1,811 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు 823 ఓట్లు మాత్రమే వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 988 ఓట్ల మెజార్టీ సాధించారు.

**రౌండ్ల వారీగా రాగమయి సాధించిన ఓట్లు**

| | మట్టారాగమయి | సండ్ర | ఆధిక్యత |
|---|---|---|---|
| 1. | 4,727 | 4,930 | 203 |
| 2. | 4,999 | 3,757 | 1,039 |
| 3. | 5,143 | 4,740 | 1,442 |
| 4. | 4,419 | 4,004 | 1,857 |
| 5 | 5,507 | 5,203 | 2,161 |
| 6 | 5,679 | 4,486 | 3,354 |
| 7 | 5,432 | 4,225 | 4,541 |
| 8 | 4,887 | 4,333 | 5,095 |
| 9 | 5,488 | 4,245 | 6,251 |
| 10 | 4,823 | 4,332 | 6,690 |
| 11 | 6,376 | 5,498 | 7,568 |
| 12 | 4,902 | 4,240 | 8,230 |
| 13 | 5,492 | 4,634 | 9,088 |
| 14 | 5,360 | 3,861 | 10,587 |
| 15 | 5,707 | 3,558 | 12,736 |
| 16 | 5,177 | 4,448 | 13,465 |
| 17 | 4,906 | 4,175 | 14,196 |
| 18 | 5,919 | 4,359 | 15,756 |
| 19 | 4,221 | 3,709 | 16,266 |
| 20 | 5,904 | 3,800 | 18,370 |
| 21 | 4,383 | 4,278 | 18,475 |

## సత్తుపల్లిలో..

సత్తుపల్లిలో 2,43,118 మంది ఓటర్లకు గాను 2,12,549 మంది ఓటర్లు ఓటు హక్కువినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో 23 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయికి 1,11260, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు 91,797 బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావుకు 1840, సీపీఎం అభ్యర్థి మాచర్ల భారతికి 1,210 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మినహా మిగిలిన 21 మందికి కనీస డిపాజిట్లు రాలేదు. మిగిలిన అభ్యర్థులకు నమోదైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. బీఎస్పీ అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావుకు 1,400, పీపీఐ అభ్యర్థి ఆకుల పాల్‌కు 373, ఏడీఆర్పీ అభ్యర్థి అంబోజు సుమలతకు 1,299, బీసీవైపీ అభ్యర్థి కొలికపోగు స్వామికి 140, ఎంపీఆర్ఎస్పీ అభ్యర్థి ప్రసాద్ బాబు నారపోగుకు 177, ఎస్‌జేపీ అభ్యర్థి కె. బాలప్రసాద్‌కు 238, బీఎంపీ అభ్యర్థి మిక్కిలి గాంధీకి 173, డీఎస్ఎం అభ్యర్థి మేడి బసవయ్యకు 413, ఏఎస్పీ అభ్యర్థి మోదుగు చలపతి రావుకు 330, స్వతంత్ర అభర్థులు ఇసన్నపల్లి రామారావుకు 398, కనకపూడి నాగార్జునకు 171, జాడి చొక్కారావుకు 386, నామా విజయ్‌కు 332, నారాపోగు దీప్తికి 253, పాతకోటి అరుణకు 572, మాడుగుల చిన్నకృష్ణయ్యకు 224, లాజర్ బీరెల్లికి 765, వీరయ్య చిప్పలపల్లికి 792, సిద్దెల రాంబాబుకు 78, నోటాకు 628 ఓట్లు నమోదయ్యాయి.

# వైరాలో కాంగ్రెస్ జోరు..

- 33 ,045 ఓట్ల మెజార్టీతో రాందాస్‌నాయక్ భారీ విజయం
- ప్రతీ రౌండ్‌లో భారీ మెజార్టీ


రాందాస్ నాయక్

వైరా: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. అందులో భాగంగానే వైరా నియోజకవర్గంలో కూడా ఎన్నడూ కనీ వినిఎరగని మెజార్టీతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి చుక్కలు చూపించేలా నియోజకవర్గ ప్రజలు తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రతీ రౌండ్‌లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 14 టేబుళ్ల, 18 రౌండ్‌లలో కౌంటింగ్ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 252 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతి పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ లీడ్ కొనసాగించారు. వైరా నియోజకవర్గంలో మొత్తం 1,93,069 ఓట్లు ఉండగా 1,69,457 ఓట్లు పోలయ్యాయి. వాటిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్‌కు 93,913 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు 60,868 ఓట్లు వచ్చాయి. దీంతో రాందాస్ నాయక్ 33,045 ఓట్లు మెజార్టీతో గెలుపొంది వైరా బాద్‌షా నిలిచాడు.

**పోస్టల్ బ్యాలెట్‌లోనూ హవా**

పోస్టల్ బ్యాలెట్‌లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ తన ఆధి పత్యాన్ని కొనసాగించారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్‌లు 2,054 పోలవ్వగా కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్‌కు 1,516 పోలయ్యాయి. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్‌కు 412 , సీపీఎం అభ్యర్థి వీరభద్రానికి 38, బీఎస్పీ అభ్యర్థి రాంబాబుకు 29, జనసేన అభ్యర్థి సంపత్‌నాయక్‌కు 33 ధనసరి వెంకటేశ్వర్లుకు 8, వర్సా రాములుకు 8, యం.శ్యాంలాల్ నాయక్ కు 4, నునావత్ వీరుకు 1, నమోదుకాగా నోటాకు 7 పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 1,230 ఓట్లు పోలయ్యాయి

**రౌండ్‌ల వారీగా ఓట్ల వివరాలు**

| | రాందాస్‌నాయక్ | మదన్‌లాల్ | ఆధిక్యత |
|---|---|---|---|
| 1 | 4,202 | 2,807 | 1,395 |
| 2 | 4,622 | 3,722 | 900 |
| 3 | 5,219 | 3,701 | 1,518 |
| 4 | 4,709 | 3,472 | 1,237 |
| 5 | 5,239 | 4,083 | 1,156 |
| 6 | 4,457 | 3,255 | 1,202 |
| 7 | 4,353 | 3,585 | 768 |
| 8 | 4,763 | 3,046 | 1,717 |
| 9 | 5,917 | 3,116 | 2,801 |
| 10 | 5,577 | 3,169 | 2,408 |
| 11 | 6,429 | 4,397 | 1,852 |
| 12 | 5,384 | 3,567 | 1,817 |
| 13 | 5,512 | 3,216 | 2,296 |
| 14 | 5,618 | 3,142 | 2,476 |
| 15 | 4,812 | 2,776 | 2,036 |
| 16 | 4,986 | 2,928 | 2,058 |
| 17 | 4,517 | 2,933 | 1,584 |
| 18 | 6,081 | 3,581 | 2,500 |

## వైరాలో..

వైరా: వైరా నియోజకవర్గంలో మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మినహా మిగిలిన అభ్యర్థులందరూ డిపాజిట్ కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో రెండు సార్లు పోటీ చేసింది 2009 లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చవి చూసింది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు అవకాశం దక్క లేదు. మళ్లీ 2023 ఎన్నికలలో పోటీ చేసే అవకాశం రావడంలో పార్టీ తమ సత్తా చాటింది. ఓటర్లు కసిగా చేతి గుర్తు పై ఓటు వేసి పార్టీ బలాన్ని నిరూపించారు. వివిధ పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు నమోదైన ఓట్లు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ కు 93,913, బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్‌కు 60, 868 ఓట్లు నమోదయ్యాయి. సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంకు 4,439, జనసేన అభ్యర్థి సంపత్ నాయక్‌కు 2,712, ఏఏడీఆర్ పార్టీ అభ్యర్థి మాళోత్ శ్యాంలాల్‌నాయక్‌కు 1,895, బీఎస్పీ అభ్యర్థి బాణోత్ రాంబాబుకు 1,719, స్వతంత్ర అభ్యర్థులు గుగులోత్ తావుర్యా 1,145, వర్సా రాములుకు 762, గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థి ధనసరి వెంకటేశ్వర్లుకు 355, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి బాణోత్ దుర్గా ప్రసాద్‌కు 152, విదార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గుగులోత్ భావ్‌సింగ్‌కు 118, ఐసీపీఎల్ లిబరేషన్ అభ్యర్థి నునావత్ వీరుకు 99 ఓట్లు నమోదయ్యాయి.

## క్లుప్తంగా

### ఆర్యవైశ్యులు వనసమారాధన


వనసమారాధనలో ఆడుకుంటున్న చిన్నారులు, మహిళలు

తల్లాడ: తల్లాడలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహించారు. కొత్తగూడెం రోడ్డులో ఉన్న సర్వయ్య మామిడి తోటలో ఆర్యవైశ్యులు వనసమారాధనలో భాగంగా రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు పలు రకాల ఆటలు ఆడారు. ఈ మేరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. అనంతరం అందరు కలిసి సమష్టిగా భోజనాలు చేశారు.

### జెడ్పీటీసీ భర్త మృతి

తల్లాడ: వైరా జెడ్పీటీసీ సంబూరి కనకదుర్గ భర్త లక్ష్మీనారాయణ(72) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. లక్ష్మీనారాయణ కళాకారుడిగా కూడా మంచి గుర్తింపు పొందారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

# సండ్ర... నాలుగో సారీ


కౌంటింగ్‌కేంద్రం నుంచి వెళ్తున్న సండ్ర

సత్తుపల్లి/సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 2009,2014, 2018 ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు విజయం సాధించిన సండ్ర వెంకటవీరయ్యకు ఈసారి ఓటమి ఎదురైంది. 2018 ఎన్నికల్లో 19,001 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. పాలేరు నుంచి సండ్ర మూడు సార్లు పోటీ చేయగా 1995లో కాంగ్రెస్ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌ను ఓడించి యువ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. ఇక 1999, 2004 ఎన్నికల్లో సంభాని చంద్రశేఖర్‌పై ఓటమి చవిచూశారు. పునర్విభజనతో పాలేరు జనరల్ కావడం, సత్తుపల్లి ఎస్సీ రిజర్వ్ కావడంతో 2009లో ఇక్కడకు వచ్చిన సండ్ర టీడీపీ తరపున పోటీచేసి.. సమీప ప్రత్యర్థి సంభాని చంద్రశేఖర్‌పై 9వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. మళ్లీ 2014 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి డాక్టర్ మట్టా దయానంద్‌పై 2వేల ఓట్ల తేడాతో, 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పిడమర్తి రవిపై కాంగ్రెస్ మద్దతుతో మహాకూటమి నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన వెంకటవీరయ్య 19 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇప్పుడు మట్టా కుటుంబానికి చెందిన డాక్టర్ రాగమయి చేతిలో 19,463 తేడాతో పరాజయం పాలయ్యారు. కాగా, 2018, 2023 ఎన్నికల్లో చిరకాల ప్రత్యర్థి సంభాని చంద్రశేఖర్ సండ్ర వెంకటవీరయ్య విజయం కోసం పనిచేయగా... కాంగ్రెస్ టిక్కెట్ ఆశించిన కోటూరి మానవతారాయ్, కొండూరు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసి వెంకటవీరయ్యకు మద్దతుగా ప్రచారం చేసినా విజయం దక్కలేదు.

## నిరాశతో.. నిష్క్రమించి


నిష్క్రమిస్తున్న మదన్‌లాల్

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఈ మేరకు తాము గెలుస్తామని ఎంతో ఆశతో కౌంటింగ్ కేంద్రం వద్దకు అభ్యర్థులు ఉదయాన్నే చేరుకున్నారు. ఫలితాలు వెలువడ్డాక ఓటమి పాలైన అభ్యర్థులు నిరాశతో కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు.

# గిరిజన గ్రామాలను కాపాడుకుంటా..

వైరా: నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలున్నాయని, గిరిజన గ్రామాలను కాపాడుకుంటూ గిరిజనులు, ఇతరులను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని వైరా ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం ఖమ్మం సమీపంలోని పొన్నెకల్ కౌంటింగ్ కేంద్రంలో ఆయన విజయానంతరం విలేకర్లతో మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ నిరంకుశత్వానికి ఈ ఫలితాలే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీను ప్రజలు ఆదరించారని, తెలంగాణకు రావాలిసిన, కావలసిన ఫలాలు దక్కలేదన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది ప్రజలు ఆమెకు కానుకగా తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెట్టారన్నారు. తన విజయానికి కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరిని దాహార్తిని తీర్చుతున్న వైరా రిజర్వాయర్‌లోకి సీతారామ నీళ్లతో నింపి ప్రజల కష్టాలను తీరుస్తానన్నారు. ఏన్కూరు జూలూరుపాడు ,కారేపల్లి మండలాలతో పాటుగా వైరా, కొణిజర్ల మండలాల్లో ప్రధాన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, పగడాల మంజుల, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, వడ్డె నారాయణరావు, పోలా శ్రీను, దార్న శేఖర్, పమ్మి అశోక్ తదితరులున్నారు.

# శ్రీకాంతాచారికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

సత్తుపల్లి టౌన్: తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన తొలి అమర జీవి శ్రీకాంతా చారి అని తెలంగాణ సాధన జేఏసి నాయకులు అన్నారు. ఆదివారం సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. స్వరాష్ట్ర సాధనకు శ్రీకాంతాచారి చేసిన త్యాగం మరువలేనిదన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చిత్తలూరి ప్రసాద్, కూకలకుంట రవి, ఏసురత్నం, శేషగిరిరావు, నాగాచారి, సాగర్, మధుసూదన్‌రాజు, సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబురాలు

ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో కాంగ్రెస్, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చారు. రంగులుపూసుకుని నృత్యాలు చేశారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి టౌన్: సత్తుపల్లి లో సంబురాలు చేసుకుంటున్న నాయకులు


సత్తుపల్లిలో ఫలితాలు వీక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొణిజర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


కారేపల్లిలో..


ముదిగొండ: భట్టికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


తల్లాడలో..


కల్లూరులో..


కల్లూరు రూరల్: పెద్దకోరుకొండిలో..


ఏన్కూరులో..


పెనుబల్లిలో..

# వైరాలో తొలిసారి ఎగిరిన కాంగ్రెస్ జెండా

- ఆధిక్యాన్ని ప్రదర్శించిన కొణిజర్ల, వైరా
- ఎన్నిక ఏదైనా ఈ మండలాలే కీలకం

వైరా, కొణిజర్ల: కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింది. తొలిసారిగా ఆ ప్రభంజనంలో వైరా గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడంతో గిరిజన గ్రామాలలో మైదాన ప్రాంతమైన వైరా, కొణిజర్ల మండలాల్లో కూడా కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకుంటున్నారు. 2009లో ఏర్పడిన వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేయగా మహాకూటమి నుండి డాక్టర్ బాణోత్ చంద్రావతి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్‌పై విజయం సాధించారు. అప్పటి నుంచి రాజకీయ సమీకరణలో భాగంగా కాంగ్రెస్ వైరా సీటును పొత్తుల్లో భాగంగా ఆనాటి పరిస్థితులను బట్టి త్యాగం చేస్తూ వచ్చింది. ఆ క్రమంలోనే 2014, 2018 లో చివరి నిమిషం వరకు కాంగ్రెస్, సీపీఐకి కేటాయించడం జరిగింది.

**తొలిసారి ఘన విజయం..**

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తొలిసారి హస్తం గుర్తుపై పోటీ చేయడం, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రభంజనంలో వైరాలో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ విజయం కూడా చారిత్రక విజయంగా మిగిలింది. 2014 లో సీపీఎం పార్టీ మద్దతుతో గెలుపొందిన ఆనాటి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి అయిన బాణోత్ మదన్‌లాల్ కేవలం 10,583 ఓట్ల మెజార్టీతో అప్పటి టీడీపీ అభ్యర్థి బాణోత్ బాలాజీపై విజయం సాధించాడు. అటు తర్వాత రాష్ట్ర విభజన జరగడం బీఆర్ఎస్ అధికారంలోకి రావడం జరిగింది. 2018 లో మదన్‌లాల్ అధికార బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయగా మహాకూటమి తరపున సీపీఐ అభ్యర్థిగా బాణోత్ విజయాబాయి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా లావుడియా రాములునాయక్ పోటీ చేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన గట్టి పట్టున్న అన్ని పార్టీల నాయకులు రాములునాయక్‌కు మద్దతు ప్రకటించడంతో అనూహ్యంగా ఆయన మదన్‌లాల్‌పై 2013 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం ఆయన కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా కొణిజర్ల, వైరా మండలాలు గెలుపొందిన అభ్యర్థులకే కీలక మండలాలుగా నిలిచాయి. కొణిజర్ల మండలంలో ఓటర్లు ఎక్కువ ఉండటం, రాజకీయంగా కూడా కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న మండలం ఇటు వైరా మండలం కూడా కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకత్వాన్ని ఓటు బ్యాంకును కలిగి ఉండటం ప్రస్తుత పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం బలంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. ఈ క్రమంలో పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ అధిష్టానం దృష్టిలో కూడా మంచి పేరు సంపాదించిన మాళోత్ రాందాస్ నాయక్ కు చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినప్పటికీ , కేవలం 28 రోజుల వ్యవధిలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలీకృతుడు అయ్యాడు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీలో ఎన్ని వర్గాలున్నా అంతా ఒకే తాటిపైకి వచ్చి రాందాస్ గెలుపులో భాగస్వాములయ్యారు.